రాగం :  తాళం :  గానం :
రచన : చుండూరు మధుసూదన రావు  సంగీతం : కె. రామాచారి

# 92. మ్రోగింపరా

ప ॥ మ్రోగింపరా నీ మోహన మురళి

రసరాగ హృదయా రాధికా ప్రియా

సౌందర్య సారా ఆనంద సాకార ॥ మ్రోగింపరా ॥

చ ॥ 1 నీ మృదుపదముల మువ్వల రవళులె

చలితి లలిత కలకల నాదములై

కళలకు కవితకు కమనీయ సుధలై

చిత్తము చిగురింప శిఖిపింఛ మౌళి ॥ మ్రోగింపరా ॥

చ ॥ 2 మధుర భావనల మంజుల స్వరముల

రక్తి గనుకముల రమ్య గీతికల

మధువులు చిలుకగ మమతలు పలుకగ

ఎదలు పొంగ మా వ్యధలు తీరగ ॥ మ్రోగింపరా ॥

చ ॥ 3 బృందావనిలో సుందరాంగనలు

గోకులమ్మున గోపాలకులు

నీ గానము విని నివాళులిడగా

వేయి కన్నులతో వేచి ఉండిరట ॥ మ్రోగింపరా ॥

LITTLE MUSICIANS ACADEMY LMA INDIA బాలగాంధర్వ Since 1999